ప్రజాశక్తి

సోమవారం 15 సెప్టెంబర్ 2025   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

దంచింది-ముంచింది

- గుంటూరులో జోరువాన
- చెరువుల్లా రహదారులు
- నీట మునిగిన కాలనీలు
- ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు
- జలదిగ్గంధనంలో ఏటి అగ్రహారం - ట్రాఫిక్ అస్తవ్యస్తం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని మార్కెట్ సెంటర్‌లో నిలిచిన నీరు.. పొగాకు బోర్డు కార్యాలయం రహదారిలో వాన నీరు..

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో గుంటూరులో ఆదివారం సాయంత్రం వర్షం బీభత్సం సృష్టించింది. శనివారం కురిసిన వర్షం కంటే ఆదివారం మరింత ఎక్కువగా కురవడంతో పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. రెండు గంటల కుండపోతతో 50 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రహదారులన్నీ చెరువులుగా మారాయి. పలుచోట్ల చెట్లు విరిగి పడ్డాయి. ఇళ్లు, దుకాణాలు, అపార్ట్‌మెంట్ల సెల్లార్లు, కార్యాల యాల్లోకి నీరు చేరింది. ఏటి అగ్రహారం రహదారులన్నీ జలదిగ్బంధనంలో చిక్కుకు న్నాయి. కాలనీలన్నీ తటాకాలుగా కన్పించాయి. ప్రధాన రహదారుల్లో ఎటుచూసిన వర్షం నీరు భారీగా పారడంతో అన్ని ప్రాంతాల్లోనూ వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. లక్ష్మీపురం నుంచి సంగడిగుంట వరకు పారే ప్రధాన డ్రెయిను అయిన పీకల వాగు నిండిపోవడంతో డ్రెయినేజి నీరు, వర్షపు నీరు కలిసి రహదారులపై పారింది. బృందావన్ గార్డెన్స్‌లో కారుపైకి చెట్టుపడింది. కారులోని వారు సురక్షితంగా బయటపడ్డారు.

ఆదివారం సాయంత్రం సరదాగా బయటకు వెళ్లాలనుకున్న ప్రజలకు భారీ వర్షం, ట్రాఫిక్ సమస్యలు తీవ్ర ఇబ్బందిని కలిగించాయి. మూడు వంతెనల రహదారి, కంకరగుంట ఆర్‌యూబి వద్ద నీరు నిలిచింది. మార్కెట్ నుంచి గుజ్జనగుండ్ల వెళ్లడానికి వీల్లేకుండా కలెక్టరేట్ రోడ్డులో నీరు ఏరులై పారింది. బ్రాడీపేట 18వ అడ్డరోడ్డు నుంచి కంకరగుంట మార్గంలో పీకలవాడు డ్రెయిన్ పొంగిపొర్లి దుకాణాల్లోకి నీరు

▶ 2లో

విధులు చేపట్టిన నూతన ఎస్పీలు

ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేస్తా

స్టేషన్లకు ఎవర్నీ అనవసరంగా పిలిపించొద్దు : వకుల్ జిందాల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రౌడీయిజం, మహిళలపై దాడులు, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రాధాన్యమిస్తామని, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని గుంటూరు జిల్లా

▶ 2లో

నేరాల నియంత్రణకు కఠిన చర్యలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా డి.కృష్ణారావు నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం విధులు చేపట్టారు. ఈ ఆయన మాట్లాడుతూ నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు వేగంగా న్యాయం

▶ 2లో

With Best Compliments from...
MYNENI ASSOCIATES
Since : 2001
ENGINEERS & BUILDERS
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య
Lakshman Myneni
M.I.E., Chartered Engineer
Consulting Engineer - CRDA, GMC
Consulting for
Building Plans | Estimates | P.M.C.
Lay-outs | Valuations | Constructions
Scan for Location
+91 98855 69096
mynenifiles@gmail.com
6-15-55, (1286), Ground Floor
15/2, Arundelpet, GUNTUR - 522 002
Great Minds Discuss Ideas • Average Minds Discus Events • Small Minds Discuss People

సాగర్ అన్ని గేట్ల ద్వారా నీరు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు నీటి ప్రవాహం పెరిగిన నేపథ్యంలో సాగర్ 26 గేట్లలో 16 గేట్లను 5 అడుగుల వరకు, 10 గేట్లను 10 అడుగుల వకు ఎత్తి 2,23,564 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వ ద్వారా 9500 క్యూసెక్కులు, ఎడమ కాల్వ నుండి 3090, ప్రధాన విద్యుత్ కేంద్రం నుండి 33332, ఎస్-ఎల్‌బిసి నుండి 2400, వరద కాల్వ నుండి 300, మొత్తంగా 2,73,512 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఇన్‌ఫ్లో 240023 క్యూసెక్కులు కాగా ఔట్‌ఫ్లో 322134 క్యూసెక్కులగా ఉంది. నీటి మట్టం ప్రస్తుతం 588.30 అడుగులు వద్ద ఉంది. ఇది 306.9878 టీఎంసీలకు సమానం.

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్‌పాండ్

▶ 2లో

ఇంజెక్షన్ ఇచ్చాక మహిళ మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని హాస్పిటల్ వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన

8లో

Happy Engineers Day....
సర్. మోక్షగుండం విశ్వేశ్వరయ్య
T. Sudheer, B.Tech.,
Architects Guntur Dist. President
SA
Sudheer Associates
Architects & Interior Designers
6-10-15, 10/1 Arundelpet, GUNTUR - 2,
Cell : 98496 82244
e-mail : sudheerassociates9@gmail.com

WITH BEST COMPLIEMENTS FROM....
N.SANKARAIAH, b.arch
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య
na nannapaneni
associates
architects & interior designers
Ground Floor, Kamalesh Grand, 4th Lane,
Lakshmi Puram, Guntur. Ph : 2350671,
Mob : 94402 60002. Email : SANKARAIAH_9@REDIFFMAIL.COM

With Best Compliments From...
భావి తరాలకు ఎంతో స్ఫూర్తినందించి
మనందరికీ ఎన్నో ప్రాజెక్టులనందించిన
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జ్ఞాపకార్థం
మిత్రులందరికీ ఇంజినీర్స్‌డే శుభకాంక్షలు...
Er.K.S.R. KUTUMBA RAO
B.Tech., (M-Tech. (SE.)); M.I.E.,
F.I.V., M.I.G.S., AIIISA
SRI SAI ARCHITECTS
Chartered Engineer, Structural Engineering & Approved Valuer
Govt. Registered Valuer for Income Tax
5-48-13/2, 4/13, Brodipet, Guntur - 522 002

HAPPY ENGINEERS DAY
దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న
ప్రతి ఇంజనీర్‌కీ ఇంజినీర్స్ డే
శుభాకాంక్షలు...
N.Nageswara Rao
Licenced Surveyor,
Guntur Municipal Corporation & CRDA
Cell : 94401 69919
SIGMA ARCHITECTS
Consultant for : PLANS, ESTIMATES, VALUATIONS
Door No. 8-10-297, 1st Line, Nehru Nagar, Guntur - 522 001.
Email : sigmaarchitects@gmail.com Ph : 0863-2233564

దంచింది-ముంచింది

(మొదటి పేజీ తరువాయి)

చేరింది. బ్రాడీపేట ఒకటో లైను మొత్తం వర్షం నీరు రావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పాత గుంటూరు, సుద్ధపల్లి డొంక రోడ్డు, సంగడిగుంట, లాలాపేట, కొత్తపేట, నెహ్రూనగర్, డొంక రోడ్డు ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచింది. మరోవైపు గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు గ్రామాల్లో వర్షంతో పలు ప్రాంతాల్లో పైర్లు నీట మునిగాయి. తెనాలి, పొన్నూరు, మంగళగిరి, గుంటూరు సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని పొలాల్లోకి నీరు చేరడంతో వరి, పత్తి పంటలకు నష్టమని రైతులు వాపోతున్నారు. పల్నాడు జిల్లాలోని అమరావతి, సత్తెనపల్లి, నర్సరావుపేట, చిలకలూరిపేట ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో చప్టాలపై నీరు ప్రవహించి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ప్రైవేటు ల్యాబొరేటరీలకూ ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి : నవ్యాంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ లాబొరేటరీ ప్రొఫెషనల్ అసోసియేషన్ నుతనంగా ఏర్పాటైంది. అసోసియేషన్ లోగోను సినీ ప్రముఖులు డాక్టర్ గౌతమ్‌రాజు, సంఘ సభ్యులు ఆవిష్కరించారు. స్థానిక ఓ కన్వెన్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన సభకు అసోసియేషన్ నూతన అధ్యక్షులు తాడేకోరు శ్రీహరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్రంలోని సుమారు 20-25 వేల ప్రైవేట్ మెడికల్ లాబరేటరీలను ఒకే వేదికపైకి తెచ్చామని, అన్ని లేబరేటరీలకు రిజిస్ట్రేషన్ చేయించామని చెప్పారు. ప్రతి మూణ్ణెల్లకోసారి టెక్నీషియన్లకు శిక్షణా సెమినార్లు నిర్వహిస్తామని, మారుమూల ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తామని చెప్పారు. ఇటీవల కొన్ని కార్పొరేట్ సంస్థలు ఆన్‌లైన్‌లో రూ.299, రూ.399 ప్యాకేజీలని మోసపూరిత ప్రకటనలతో ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపార సాధనంగా మార్చుకుంటున్నాయని, ఈ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించి, నిజమైన, నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు ప్రైవేట్ లాబరేటరీల ద్వారా అందించడం తమ లక్ష్యమని చెప్పారు. ప్రైవేటు లేబరేటరీల్లోనూ పరీక్షకు ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్‌ను కోరారు. ఇందుకు ప్రభుత్వం అంగీకరిస్తే రాష్ట్రంలోని 20 వేల లాబరేటరీలు, వాటిపై ఆధారపడిన కుటుంబాలు జీవనోపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. సభలో కొల్లి బ్రహ్మయ్య, అడ్వైజర్ కమిటీ చైర్మన్ ఆనం సంజీవరెడ్డి, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దుర్గాప్రసాద్, కోశాధికారి నారాయణరావు సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తెనాలి : స్థానిక చెంచుపేట వర్కర్స్ క్లబ్-2 కార్యాలయంలో ఆదివారం క్లబ్ సమావేశం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ హెచ్ భాను ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి నడక ఎంత ముఖ్యమో అదే విధంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలను తెలుసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవటం అంతే అవసరమన్నారు. శరీరములోని ప్రతి అవయవానికి ఒక ప్రత్యేకత ఉందని, చెవి ముక్కు గొంతు సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. సహజంగా వృద్ధాప్యంలో ఎలర్జీ, తల తిరుగుడు, మెడ నరాల నొప్పులు వస్తుంటాయని, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. క్లబ్ తరపున డాక్టర్ భానుప్రసాద్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఆనందరావు, భుజంగరావు, మురహరిరావు, సత్యనారాయణ రాజు, సర్రణి పూర్ణ, రావి సుబ్బారావు, అనూరాధ, రమాదేవి, డి.ఉమామహేశ్వరరావు, టి,సత్యనారాయణ పాల్గొన్నారు.

అవొప ఆధ్వర్యంలో రూ.45లక్షల స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి - గుంటూరు

అవొప ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన 240 మంది పేద విద్యార్థులకు రూ.45 లక్షలు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో ఆదివారం అవొప రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, క్రేన్ సంస్థల అధినేత గ్రంధి కాంతారావు హాజరై స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లి తల్లిదండ్రులకు, సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. గ్రంధి కాంతారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకొని ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. అవొప నగర అధ్యక్షులు కేవీ బ్రహ్మం మాట్లాడుతూ రూ.45 లక్షల స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమం గుంటూరులో నిర్వహించటం అభినందనియమని అన్నారు. అవొప ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ గార్లపాటి సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే ఏడాది దాతల సహకారంతో రూ.కోటి స్కాలర్‌షిప్‌లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, పువ్వాడ చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, పొట్టి శ్రీరాములు. చింతా కృష్ణారావు, అవొప రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ నిర్మల, రాధాకృష్ణయ్య, మహంకాళి శ్రీనివాసరావు, మద్ది సాయిరమేష్ పాల్గొన్నారు.

కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసిపి యత్నం : మంత్రి మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

అవకాశవాద రాజకీయాలతో కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసిపి యత్నిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక బోస్ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారంనాయన విలేకర్లతో మాట్లాడుతూ నాలుగైదు నెలలుగా జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తూ వైసిపి దుష్ప్రచారం చేస్తోందని, వైసిపి, ఆ పార్టీ అధినేత జగన్ తీరు చూస్తే గతంలో వారి అరాచక పాలన గుర్తొస్తోందని విమర్శించారు. అమలాపురంలో కులాల మధ్య చిచ్చుపెట్టి ఆ పార్టీ మంత్రివర్గ సహచరులు విశ్వరూప్ ఇంటిపై దాడి జరిగినప్పుడు జగన్ ఏమయ్యారని ప్రశ్నించారు. ఆ పార్టీ ఎమ్మెల్సీ డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసినప్పుడు, విశాఖపట్నంలో డాక్టర్ సుబ్రమణ్యంపై దాడి జరిగినప్పుడు ఫోన్ పరామర్శలు గుర్తుకు రాలేదా? అని అన్నారు. కైకలూరు, మచిలీపట్నం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టెండర్లు వేస్తే అంతు చూస్తామని కాంట్రాక్టర్లను బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు సహాయం చేస్తున్నా వైసిపి ఓర్వలేకపోతోందన్నారు. ప్రజలు కోరుకునేది అభివృద్ధి, రాష్ట్ర పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు, ప్రశాంత వాతావరణమని, దానికి విఘాతం కలిగించే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టిస్తే సహించేది లేదని అన్నారు. పెడదారి పడుతున్న యువత సన్మార్గంలో నడిపించేందుకు గంజాయి కేసులో అరెస్టు చేస్తే, జగన్ తెనాలి వచ్చి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించే ప్రయత్నం చేశారన్నారు. పిఠాపురంలో కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరించారని, పండుగలు ఊరేగింపుల సందర్భంగా కూడా కులాల మధ్య చిచ్చుపెట్టి ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. జన సైనికులు సమన్వయంతో వ్యవహరించి వారి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం జన సైనికులు, వీర మహిళలపై ఉందని అన్నారు. మంత్రి వెంట జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ ఎం.చిట్టిబాబు ఉన్నారు.

ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేస్తా

(మొదటి పేజీ తరువాయి)

నూతన ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. ఆదివారం బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సిఎం చంద్రబాబు రాజధాని ప్రాంతంలో ఎస్పిగా నియమించారని, దీన్ని తాను ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేస్తానని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తానని, జిల్లా పోలీస్ అధికారులతో కలిసి టీ వర్క్ చేసి ప్రజలకు మంచి పోలీసింగ్ ఇవ్వడానికి కృషి చేస్తానని అన్నారు. పోలీసు అధికారులతో సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించాలని, అవాంఛనీయ సంఘటన జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఘటన ఏ సమయానికి జరిగింది? పోలీస్ అధికారులు ఏ సమయానికి ఘటన ప్రదేశానికి చేరుకున్నారు? సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రణాళికలను పాటించారు? ఏ విధంగా ఆ సమస్యను పరిష్కరించారు? అనేది చాలా ముఖ్యమన్నారు. ఒక్కోసారి మన స్పందన పెద్దపెద్ద సమస్యలను పరిష్కరించగలదన్నారు. చట్టబద్ధంగా వ్యవహరించాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. రౌడీషీటర్లు, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిపై తరచూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వారి కదలికలను, దైనందిన జీవన విధానాన్ని, వారు చేసే పనులను పరిశీలించి, అనుమానిత చర్యలుంటే వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ర్యాలీలు, బంద్‌లు, ఊరేగింపులు వంటి కార్యక్రమాల సమగ్ర సమాచారాన్ని సేకరించి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పేకాట, కోడిపందాలు, మట్కా, సింగిల్ నంబర్ వంటివి జరగకుండా చర్యలు తీసుకుంటూ, ఎవరైనా వాటిని నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా, మానవతా దక్పథంతో వ్యవహరించి, వారి సమస్యలను చట్టపరిధిలో సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుదారులు సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్లలో ఎక్కువ సమయం వారిని కూర్చొబెట్టొద్దని, స్టేషన్‌కు ఎవర్నీ అనవసరంగా పిలిపించొద్దని చెప్పారు. డయల్ 112, శక్తి కాల్ సెంటర్‌కు వచ్చే ఫోన్ కాల్స్ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. రాత్రి గస్తీ విధులు నిర్వహించే సిబ్బంది తమతో పాటు తప్పకుండా లాఠీ, విజిల్ వాహనాలకు పోలీస్ సైరన్ కలిగివుండాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీలు రమణమూర్తి, రవికుమార్, హనుమంతు, ఎస్‌బి సిఐ అలహరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్స్ వేలం వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ బఅందం ఈనెల 16న గుంటూరు నగరంలో పర్యటిస్తున్న దృష్ట్యా దఅష్ట్యా అదే రోజు నిర్వహించాల్సిన జిఎంసి కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్స్ బహిరంగ వేలాన్ని వారం రోజులు పాటు వాయిదా వేస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు. పాత గుంటూరులోని శ్రీకఅష్ణ కళ్యాణ మండపం, కాపు కమ్యూనిటీ హాల్, భారత పేటలోని మదర్ థెరిసా కమ్యూనిటీ హాల్, పొన్నూరు రోడ్డులోని లాల్‌జాన్ బాషా షాదీఖానాకు వేలం నిర్వహించటం జరుగుతుందన్నారు.

తాగునీటిలో పరిమితంగానే యురేనియం

తురకపాలెం కాలుష్యంపై కలెక్టర్ వివరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి : తురకపాలెంలో యురేనియం కాలుష్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామంలో సెకండరీ హెల్త్ సంచాలకులు డాక్టర్ సిరి ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి కమిటీ సందర్శించిందని, తాగునీటి వనరులు, పారిశుధ్యం, జీవనశైలి, వ్యవసాయ సంబంధిత అంశాలు, పర్యావరణ పరిస్థితులను, క్లినికల్ కేసు రికార్డులను పరిశీలించిందని పేర్కొన్నారు. గ్రామంలో 8 నీటి నమూనాలను, కమ్యూనిటీ వాటర్ సోర్సులు, మరణించిన వారి ఇళ్ల బోరు బావుల నుండి సేకరించారని తెలిపారు. వీటిలో బయాలజికల్ కాలుష్యం తేలిందని, కొన్ని నమూనాలలో ఏరోబిక్ మైక్రోబయల్ కౌంట్ ఉందని తెలిపారు. నీటిలో యురేనియం పరిమితి భారత ప్రమాణాల సంస్థ (బిఐఎస్), ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం తాగు నీటిలో యురేనియం పరిమితి లీటరుకు 30 మైక్రో గ్రాములుగా ఉందని, అదనంగా, పరమాణు శక్తి నియంత్రణ మండలి, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని లీటరుకు 60 మైక్రో గ్రాములు వరకు పరిమితిని సూచిస్తోందని, తురకపాలెంలో సేకరించిన 8 నీటి నమూనాల్లో 4 నమూనాలలో యురేనియం ఆనవాళ్లు అనుమతించిన పరిమితి లోపలే నమోదయ్యాయని పేర్కొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని : మండల పరిధిలోని నంబూరులో శనివారం పిడుగు పడి గాయపడిన మరియమ్మ, మణికుమారి, ప్రభావతిని సిపిఎం నాయకులు ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. ఎన్.శివాజీ, ఎ.వెంకటరెడ్డి, ఎ.రామారావు, కె.సత్యనారాయణ, బి.సాంబయ్య, ఎస్.నీలాంబరం పాల్గొన్నారు.

డాక్టర్ వసంతరావుకు అవార్డు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగంలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎం.వసంతరావుకు ఉత్తమ టీచర్ అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్ ఎంఇడి ప్రొస్పరిటి అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ కానూరులో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 మందికి ఈ అవార్డులను ప్రదానం చేయగా వారిలో వసంతరావు ఒకరు.

నేరాల నియంత్రణకు కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అందించే దిశగా ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు. పోలీసు శాఖలో క్రమశిక్షణ, జవాబుదారీతనం, పారదర్శకతను పెంపొందించడంతో పాటు ప్రజా సమస్యలపై మరింత దృష్టి పెట్టి, పోలీస్ శాఖ పట్ల ప్రజలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేర నియంత్రణకు చర్యలు తీసుకుంటామని, స్నేహపూర్వక పోలిసింగ్‌ను అమలు చేస్తామని చెప్పారు. నేరాలను అరికట్టడంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

సాగర్ అన్ని గేట్ల ద్వారా నీరు

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 14 గేట్లను నాలుగు మీటర్ల వరకు, ఒక గేటును 2.5 మీటర్ల వరకు ఎత్తి పులిచింతలకు 3,02,629 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఇ వెంకటరమణ ఆదివారం తెలిపారు. వరద నీరు వస్తుండడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశామన్నారు. ఎగువున ఉన్న నాగార్జున సాగర్ నుంచి 3,05,000 క్యూసెక్కుల నీరు వస్తోందన్నారు. రిజర్వాయర్లో 74.58 మీటర్ల వరకు నీరుందని, ఇది 6.462 టీఎంసీలకు సమానమని చెప్పారు.

దంపతుల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - తెనాలి

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యా భర్తలు ఆత్మహత్యాయత్నం చేశారు. సేకరించిన వివరాల ప్రకారం శ్రీకాకుళం కు చెందిన ప్రసాద్, రాధిక దంపతులు కొంతకాలం క్రితం పట్టణానికి వచ్చి బాలాజీ రావు పేటలో ఉంటూ తాపీ పనికి వెళు తుంటారు. కుటుంబ సలహాల నేపథ్యంలో ఆది వారం పరస్పరం వాదులాడు కున్నారు. ఇరువురూ ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన స్థాని కులు వారిరువురిని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. భార్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

బ్రాహ్మణ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక బ్రాడీపేట బ్రాహ్మణ సేవా సమితి భవనంలో ఆదివారం బ్రాహ్మణ ఉపాధ్యాయులను సన్మానించారు. ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన సభకు తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వీసీ జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 56 మందికి ఉపాధ్యాయులకు పలువురు ప్రముఖులు అవార్డులు ప్రదానం చేశారు. సమాఖ్య అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), సమాఖ్య నాయకులు మంగళంపల్లి అంజిబాబు, రామభద్రుడు, కసలపాటి లక్ష్మీనారాయణ, పేరి శ్రావణ్, కుప్పం ప్రసాద్, కౌతా ధర్మ సంస్థల అధినేత కౌతా సుబ్బారావు, నిమ్మరాజు శారద, గుంటూరు బ్రాహ్మణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి రంగావఝ్ఝుల లక్ష్మీపతి, పోతావఝ్ఝుల పురుషోత్తమ శర్మ, మాగంటి శాస్త్రి పాల్గొన్నారు.

పారుతున్న నీరు

పొంగుతున్న వాగులు

ప్రజాశక్తి - నాదెండ్ల

ఆదివారం కురిసిన భారీ వర్షానికి మండలం లోని అమీన్ సాహెబ్ పాలెం గ్రామం వద్ద చిలకలూరిపేట నుంచి నరసరావుపేట హైవే వద్ద రోడ్డు పైన కొండ కాలువ వాగు భారీగా రోడ్డుపై ప్రవహిస్తుంది. దీంతో వాహనదారులు. ద్విచక్ర వాహనాలు కార్లు బస్సులు లారీలు అమార్గంలో వెళ్లాలంటేనే ఇబ్బందికరంగా మారింది.

ఉద్యోగ, ఉపాధ్యాయులను పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్య లను పరిష్కరించాలని ఎస్.టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు రాష్ట్ర డైరి కన్వీనర్ పోటు శ్రీనివాసరావు అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యా యుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోం దన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను వెంటనే విడుదల చేయాలని, గత పిఆర్సి, డిఏ బకాయిలు, సీపీఎస్‌ను రద్దు చేయాలని, మెమో నెం. 57ను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తహశీల్దార్ చొరవతో కార్యాలయానికి కొత్త హంగులు

ప్రజాశక్తి- నరసరావుపేట

ఏ శాఖలో నైనా, ఏ కార్యాలయంలో నైనా నిబద్ధత గల నాయకుడు, అధికారి ఉంటే ఆ శాఖ,ఆ కార్యాలయం అభివృద్ధి చెందుతుంది. దీనికి నిదర్శనం నరసరావు పేట పల్నాడు జిల్లా కేంద్రం నరసరావు పేట తహసీల్దార్ కార్యాలయం. గతంలో నరసరావుపేట తహసీల్దార్‌గా ఏ అధికారి పనిచేసినా వచ్చామా విధులు నిర్వహిం చామా అన్నట్లు ఉంటారు. కానీ ప్రస్తుతం నరసరావుపేట తహశీల్దార్ కొలికినీడి వేణుగోపాలరావు మాత్రం అందరికంటే భిన్నంగా విధి నిర్వాహణలో తన మార్క్ చూపిస్తున్నారు. మండల ప్రజలకు ఎల్ల

ముస్తాబైన తహశీల్దార్ కార్యాలయం

వేళలా అందుబాటులో ఉంటూ కింది స్థాయి సిబ్బందికి మంచి సలహాలు, సూచనలు ఇస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. నరసరావుపేటలో భాద్యతలు చేపట్టిన దగ్గర నుండి కార్యాలయ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిధులతో అన్ని పనులు చేపట్టా లంటే ఎంతో సమయం పడుతుందని మండలంలోని కొంతమంది దాతల సాయం తో పనులు చేపట్టారు. కార్యాల యంలో కొత్తగా సీలింగ్ చేయించారు. పాత ఫ్యానుల స్థానంలో కొత్తవి అమ ర్చారు. గోడలకు రంగులు వేయించి తగినన్ని అలమరాలు ఏర్పాటు చేయిం చారు. కార్యాలయం ఆవరణలో వర్షం వచ్చినపుడు ఇబ్బంది లేకుండా గ్రావెల్ వేయించారు. ప్రక్కనే ఉన్న ట్రెజరి కార్యా లయం, కోర్టు వద్దకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచి నీటి బోరును ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు.

గర్భకోశ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరి

డాక్టర్ సాయి మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పాడి పశువుల సంఖ్య పెంపొందించేందుకు అమలు చేస్తున్న పెయ్య దూడల ఉత్పత్తి పథకంలో రైతులు భాగస్వాములు కావాలని రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామ పశు వైద్యులు డాక్టర్ అవుల సాయిమహేష్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రధాన ఆదాయ వనరు అయిన పశు సంపదను పెంపొందించడం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థికాభివద్ధికి పశు సంవర్ధక శాఖ కషి చేస్తుందన్నారు. చూడు నిలవని, ఎదకు రాని పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు చేయించి చికిత్స చేయించాల్సిన అవసరం ఉందన్నారు. పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం లాభసాటిగా ఉండాలంటే సీజనల్ వ్యాధులపై పెంపకందారులకు అవగాహన అవసర మన్నారు.

పెయ్యదూడల ఉత్పత్తి లాభదాయకం...

పెయ్యదూడల ఉత్పత్తి పాడిరైతులకు లాభసాటిగా ఉంటుందని డాక్టర్ సాయి మహేష్ రెడ్డి అన్నారు. మేలు జాతి దున్నల నుండి సేకరించిన వీర్యం ద్వారా నాణ్యమైన పశు వులను అభివద్ధి చేస్తున్నారని అధునాతన సాంకేతికతతో 95 శాతం ఆడ దూడలు పుట్టే అవకాశం ఉందన్నారు. కత్రిమ గర్భాధారణ పరీక్షలు చేయడంతో పాటు రాయితీపై ఆడ దూడలు పుట్టే ఇంజక్షన్లు పశుపోషకులు సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు 75శాతం రాయితీ కల్పిస్తుందన్నారు.

సిపిఎం కార్యాలయానికి ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణం పాత బస్టాండ్‌లోని సిపిఎం కార్యాలయానికి పట్టణంలోని పణిదం చేనేత సొసైటీ ప్రాంతానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గంజి వీరాస్వామి ఆదివారం ఇన్వర్టర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులైన గంజి రాములు, అంజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుల మైన గంజి వీరాస్వామి, అంజయ్య, శ్రీనివాసరావు ఈ ఇన్వర్టర్‌ను బహూకరించినట్లు ఆయన తెలిపారు. ఇన్వర్టర్‌ను సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమలకు అందజేశారు. ప్రముఖ న్యాయవాది పిన్ననేని పాములయ్య అధ్యక్షత వహించిన ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ కీర్తిశేషులు గంజి రాములు, అంజమ్మలు గత అనేక సంవత్సరాలుగా వారి

ఇన్వర్టర్‌ను బహూకరిస్తున్న గంజి వీరాస్వామి

కుటుంబం సిపిఎంతో మమేకమై ప్రజాతంత్ర ఉద్యమాల్లో పాల్గొని పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వారి వారసత్వాన్ని ఉనికిపుచ్చుకొన్న వారి కుమారులు నేటికీ సిపిఎం పార్టీకి విధేయులై పనిచేస్తున్నారని అన్నారు. వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సిపిఎం కార్యాలయంకు ఇన్వర్టర్‌ను బహూకరించి నందుకు వారికి ఆయన కతజ్ఞతలు తెలిపారు.

లాంచీ స్టేషన్ ఆదాయం రూ.78వేలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండలో ఆది వారం పర్యాటకుల నెలకొంది.స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగా ర్జున కొండకు లాంచీలలో వెళ్లిన పర్యాటకులు కొండలోని మ్యూజియంలో ఉన్న బుద్దిని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహా స్థూపం, అశ్వమేధ శాల, స్నానాల గట్టు, బోది వక్షం చూసి తన్మయం చెందారు. అనంతరం పచ్చని కొండల మధ్య ఉన్న అనుపు, యాంపి స్టేడియం, అశ్వమేద యగ్నశాల, శ్రీ రంగనాథస్వామి దేవాలయం, తదనంతరం 60 అడుగుల ఎత్తు నుండి జాలువారే ఎత్తిపోతల జలపాతాన్ని తిలకించారు. శనివారం లాంచీల ద్వారా 78,000 రూపాయల ఆదాయం పర్యాటక శాఖకు సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

బాక్సింగ్‌లో ఏపీఆర్డీసీ విద్యార్థుల ప్రతిభ

బంగారు, వెండి పతకాలు సొంతం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నంద్యాల జిల్లా ఓక్ గ్రామంలో ఈ నెల 13న జరిగిన ఇంటర్ జోనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో స్థానిక ఏపీఆర్డీసీ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పోటీలో పాల్గొన్న ద్వితీయ సంవత్సరం బీఎస్సీ విద్యార్థి భరత్ రెడ్డి ప్రదమ స్థానాన్ని కైవసం చేసుకొని బంగారు పతకం సాధించగా మొదటి సంవత్సరం బీకాం విద్యార్థి ఎస్.కె నజీర్ ద్వితీయ స్థానాన్ని పొంది వెండి పతకాన్ని గెలుచు కున్నాడు. జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో గెలుపొందిన వీరు ఇద్దరు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. కళాశాలలో ఆటలకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థినులను ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్ నయింభానుకు విద్యార్థులు కతజ్ఞతలు

తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన వీరిని కళాశాల ప్రిన్సిపాల్ నయింభాను, అధ్యాపకులు, అభినందించారు.

దుగ్గిరాల గ్రామాభివృద్ధికి సహకరిస్తాం

ప్రజాశక్తి - దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో ప్లాస్టిక్ వాడకం నివారణ, పార్కులు ఏర్పాటుతోపాటు గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని స్థానిక కాంటినెంటల్ కాఫీ ఫ్యాక్టరీ ఎమ్‌డి చల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం ఫ్యాక్టరీ కార్యాలయంలో ఆయన్ను కలిసిన గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలోని రెండు మూడు వార్డులను మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామన్నారు. విజయవాడకు చెందిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ వారు ఆయన సేవలకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన సందర్భంగా గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, కో-ఆర్డినేటర్ గద్దె శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కె.వివేకానంద పాల్గొన్నారు.

శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జూలకంటి శోభారాణి

మహిళా సాధికారతకు పెద్దపీట

ప్రజాశక్తి - వెల్దుర్తి

మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం వంద రోజులు ముగిసిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. మండల పరిధిలోని మహిళా మణులకు విజయవంతంగా వంద రోజులు శిక్షణ ఇచ్చిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శోభారాణి మాట్లాడుతూ.. ఆడపడుచుల ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తుందని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ లు, తల్లికి వందనం, ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను తీసుకొచ్చి మహిళలను ఆర్థికంగా పురోగమించేలా చర్యలు తీసుకుంటుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలువురు మహిళలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్యేకు ఉపాధ్యాయ నేతల వినతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో తాము నష్టపోయామని కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యా యులు, ఉద్యోగుల సమస్యలు పరిష్క రించేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాలని టీచర్స్ ఫెడరేషన్ నేతలు ఆదివారం మాచెర్ల ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రానున్న అసెంబ్లీ సమా వేశా ల్లో తమ పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేకు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వివి రవి కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు కె.కష్ణారావు,మచర్ల మండల అధ్యక్షుడు కృష్ణార్జి నాయక్, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా కౌన్సిలర్లు రాము,పిచ్చయ్య, శ్రీనివాసరావు, బాధరయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్, సెపక్ తక్రా జట్ల ఎంపికలు వాయిదా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం జరగవలసిన అండర్ 19 స్కూల్ గేమ్స్ బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలు అకాల వర్షాల కారణంగా వాయిదా వేస్తున్నట్లు అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి. నరసింహారావు, నిర్వాహకులు విద్యా కేం ద్రం జూనియర్ కాలేజీ ఫీజికల్ డైరెక్టర్ పి.శివరామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తదుపరి ఎంపికల తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

ప్రబలుతోన్న సీజనల్ వ్యాధులు - ఆందోళనలో ప్రజలు

చికిత్స కోసం ఆసుప్రతికి వచ్చిన ప్రజలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలో జ్వరాలు..జలుబు..దగ్గులు..ఒళ్ళు నిప్పులు.. ప్రస్తుతానికి ఎవరిని కదిలించినా ఇదే సమస్య. దోమ కాటు, వైరస్, సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు జ్వరాలతో బాధపడుతున్నారు. విపరీతమైన నొప్పులతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కూలి చేసుకునే వారు వ్యాధులతో పనికి వెళ్లలేక ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జ్వరం వచ్చిందంటే వారం, పది రోజుల దాకా నడవలేని పరిస్థితి. దోమకాటులో డెంగ్యూ ప్రబ లిందేమోనన్న అనుమానంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పట్టణం లోని ప్రయివేటు ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి. వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్తే రక్తపరీక్ష, మూత్ర పరీక్ష, ఎక్స్‌రే అంటూ దాదాపు రూ. 2500 నుంచి 3వేల ఖర్చవుతోందని వాపోతున్నారు. ప్రస్తుతం ఎండ వేడిమి కూడా ఎక్కువ ఉండడంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. మరోవైపు పారిశుద్ధ్య సమస్య, కలుషిత నీరు లాంటి ప్రధాన సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. సాగర్ నీరు పట్టణంలో షుమారుగా 80 శాతం మంది నీరు తాగుతారు. నీరు రంగు, రుచి మారిందరి గ్రామస్తులు చెబుతున్నారు. పట్టణాల్లో పారిశుధ్యం లోపించి చెత్త ఎక్కడికక్కడ టన్నుల కొద్ది పెరిగిపోతోంది. ఫ్రైడే-డ్రైడే ఫలితాలు ఇవ్వటం లేదు. మంచినీటి ట్యాంకులను తప్పనిసరిగా వారానికొకసారి శుభ్రం చేసుకునే విధంగా అవగాహన కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఆశలు, ఎఎన్ఎంల ద్వారా సచివాలయ సిబ్బందితో "సమన్వయం చేసుకుని దోమలు వృద్ధి చెందకుండా ఇంటింటికి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెబుతున్నారు. పట్టణాలు, పల్లెల్లో బ్లీచింగ్ వేయడం, పాగింగ్ చేయడం పలుమార్లు చేపట్టాలనీ, కాల్వలో మురుగు నీరు నిల్వలేకుండా చూడాలనీ, మెడికల్ క్యాంపులు నిర్వహించాలనీ, దోమల నివారణకు మస్కిటో కాయిన్స్, కడ్డీలు, దోమ తెరలు ఉచితంగా ఇవ్వాలని పేద ప్రజలు ప్రభుత్వాధికారులను కోరుతున్నారు.

మాట్లాడుతున్న కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ

పత్తికి కనీస మద్దతు ప్రకటించండి

ప్రజాశక్తి - యడ్లపాడు

పత్తి దిగుబడులపై సుంకాల రద్దు జిఓను ఉపసంహరించాలని, సిసిఐ కొనుగోళ్లని కొనసాగించాలని, కనీస మద్దతు ధర రూ.10,075లు ప్రకటించాలని కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివానం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 9 నర్సరావుపేటలో జరిగే పత్తి రైతుల సదస్సుని జయప్రదం చేయాలని, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 22న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమంలో కౌలు రైతులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం నాయకులు కల్లూరి రామారావు, శ్రీనివాసరెడ్డి, కె..రామస్వామి, గోగడ హరిబాబు పాల్గొన్నారు.

యూరియా నిల్వలపై తనిఖీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

యూరియా తనిఖీ చేపట్టిన వ్యవసాయాధిరాని జగ్గారావు

స్థానిక మన గ్రోమోర్ సెంటర్‌లో యూరియా, ఇతర ఎరు వుల నిల్వలను పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు తనిఖీ చేశారు. ఆదివారం యూరియా, ఇతర ఎరువుల పంపిణీ సరళిని పరిశీ లించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలోని అన్ని రైతు సేవకేంద్రాలకు యూరియా 260 మెట్రిక్ టన్నులు, 20 టన్నుల డిఏపి పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో కూడా స్థానిక అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా జరుగుతుందన్నారు. రైతులు అవసరానికి సరిపడా మాత్రమే తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి డి. క్రిష్ణయ్య, గ్రామ వ్యవసాయ సహాయకురాలు విదూషా పాల్గొన్నారు.

యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్న తహాశీల్దార్, ఏవో

నానో యూరియాతో ప్రయోజనం

ప్రజాశక్తి-ఈపూరు

రైతులు యూరియాకి బదులు నానో యూరియా వినియోగించడం ద్వారా బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని ఏవో ఆర్.రామారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు మన గ్రోమోర్ కేంద్రం నందు 440 బస్తాలను తహాశీల్దార్ ఏ నళిని ఏఓఆర్ రామారావు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మామూలు యూరియా,డిఏపిలో ఆవిరయ్యే లక్షణాలు ఉంటాయని నానో యూరియా,నానో డీఏపీ వాడాలన్నారు .రైతులు ప్రస్తుతం వేయదగిన పంటకి మాత్రమే ఎరువులు తీసుకోవాలని రైతులకు సూచించారు. రైతు సేవ కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మన గ్రోమోర్ మేనేజర్ చిన్నబ్బాయి, వీఆర్వో అశోక్ పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో మార్పులు అనివార్యం

ఎయిమ్స్ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ కుమార్

మాట్లాడుతున్న ప్రొఫెసర్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి - వినుకొండ

విద్యార్థి దశ నుంచే చారిత్రక, భౌగోళిక, పరిపాలన అంశాలు శాస్త్రీయ, తార్కిక పద్ధతుల్లోనే బోధించాలని ఎయిమ్స్ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కె. విజయ్ కుమార్ సూచించారు. భూగోళం పుట్టుక, చరిత్ర గమనం, మానవుడి పరిణామ క్రమంలో వచ్చిన యదార్థాలు భావితరాలకు తెలియాలంటే విద్యావ్యవస్థలో మార్పులు అనివార్యమని ఆయన పేర్కొన్నారు. వినుకొండ విద్యావంతుల వేదిక (వి.వే.క) ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జిఓ హోమ్‌లో ఆదివారం నిర్వహించిన సదస్సుకు ఆయన ప్రధాన వక్త గా పాల్గొని ప్రసంగించారు. మన దేశంలో తయారైన శాస్త్రవేత్తలను విదేశాలకి పంపుతున్నామని ఈ విధానం వల్లనే అమెరికా, చైనా వంటి దేశాలు అన్నీ రంగాల్లో ముందున్నాయని తెలిపారు. చైనా మాత్రం తమ సైన్టిస్టులు, నిపుణులను తమ దేశ శక్తి సామర్థ్యం పెంపు కోసం వాడుకొని బలమైన దేశంగా మారి అమెరికాకి సవాల్ విసురుతోందన్నారు. ఇండియా నుంచి వచ్చిన ఉద్యోగులను తిరిగి పంపాలని అమెరికా, యూరప్ దేశాలు భావిస్తున్నాయని ఇప్పటికైనా భారత దేశం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బలీయ శక్తిగా మారాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక విద్య నేర్చుకోనిదే లేనిదే అభివృద్ధి సాధ్యం కాదని, వనరులు సరిగా వాడుకుంటే దేశంలో నిరుద్యోగం మాటే వినపడకుండా చేయొచ్చన్నారు. బోధనా రంగంలో మార్పులు అనివార్యతను ప్రభుత్వాలు, పాలకులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ గమనాన్ని, దేశాల పోకడలను వివరించారు. సెమినార్ నిర్వహణ అధ్యక్షునికి సీనియర్ న్యాయవాది పీజే లూకా, పర్యవేక్షకునిగా సీనియర్ నాయవాది మూర్తి వ్యవహరించగా, మునిసిపల్ కౌన్సిలర్ షకీలా, విద్యా వంతుల వేదిక సభ్యులు విజయ్ కుమార్, పిడుగు విజయ్, ఎంఎ సాలార్, తెల్ల మేకల శ్రీనివాసరావు, భాష, మస్తాన్‌వలి, వహీదా, రామాచారి, సత్తార్, పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు, న్యాయవాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా పారుతున్న చంద్రవంక

ప్రజాశక్తి - మాచర్ల

బ్రిడ్జి వద్ద నీటి ఉధృతిని పరిశీలిస్తున్న అధికారులు

మాచర్ల, దర్గి, వెల్దుర్తి మండలాల్లో శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షంతో చంద్రవంక ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆయా మండలాల్లోని చెరువులు నిండి అలుగుపారుతున్నాయి. చంద్రవంకలో అధికంగా నీటి ప్రవాహం పెరిగింది. ఆదివారం తెల్లవారుజాము నుండి మాచర్ల పట్టణం నుండి జమ్మలమడక వెళ్లే రహదారిలో వున్న బ్రిడ్జిపై నుండి చంద్రవంక ప్రవహిస్తుంది. రామాటాకీస్ లైన్ నుండి వినాకునిగుట్టకు వెళ్ళ బ్రిడ్జి, అజాద్‌నగర్‌కు వెళ్లే బ్రిడ్జిలపైనా చంద్రవంక పారుతుంది. సాయంత్రం 6గంటల సమయానికి కూడా నీటి ప్రవాహం తగ్గలేదు. గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, తహాశీల్దార్ కిరణ్‌కుమార్ జమ్మలమడక రహదారిలో బ్రిడ్జిపై నుండి ప్రమాదకరంగా పారుతున్న చంద్రవంకను పరిశీలించారు. ఎటు వంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మురళీకృష్ణ సూచించారు. జమ్మలమడక రహదారిలో రక్షణ చర్యలు తీసుకున్నారు గానీ రామాటాకీస్ లైన్‌బ్రిడ్జి, అజాద్‌నగర్ బ్రిడ్జి వద్ద ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోవటంతో స్థానికులు ప్రమాదం మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. గతంలో ఇక్కడ బ్రిడ్జి దాటుతూ ఒక పిల్లవాడు కొట్టుకుపోయి మృతి చెందాడు. ఈ రెండు బ్రిడ్జిల వద్ద కూడా రక్షణ ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని స్థానికులు చెబుతున్నారు.

ఘనంగా ఇందిరాదత్తు జన్మదినం

ప్రజాశక్తి - మాచర్ల

మొక్కలు నాటుతున్న వెంకటరమణ దంపతులు

మాచర్ల కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీలో ఆదివారం కెసిపి సంస్థల చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరె క్టర్ వెలగపూడి ఇందిరాదత్తు జన్మదినోత్సవాన్ని ఫ్యాక్టరీ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళా మండలి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఇందిరా దత్తు జన్మదినోత్సవాన్ని ఫ్యాక్టరీ ఉద్యో గులు ప్రతిఏడాది పర్యా వరణ పరిరక్షణ దినోత్సవంగా జరుపుకోవటం అనవాయితీ. అందులో భాగంగా 500 మొక్కలు నాటారు. ముందుగా ఆలయాల్లో పూజలు నిర్వహిం చారు. ఫ్యాక్టరీ ఆవ రణలోని కెసిపి వ్యవస్థాపకులు వెలగపూడి రామకృష్ణ నూతన విగ్రహాన్ని యూనిట్ హెడ్‌వి. వెంకటరమణ ప్రారంభించారు. వెలగపూడి లక్షణ్ దత్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉద్యోగుల సమక్షంలో వెంకటరమణ ఉద్యోగు లందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి, 250 మందికి కంటి పరీక్షలుచేసి, మందులు పంపి ణీ చేశారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. మేనేజర్ రమణారావు, ఫ్యాక్టరీ హెచ్ఓడీలు, యూనియన్‌ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

ఎంపికైన బాల, బాలికల కబడ్డీ జట్లు

కబడ్డీ జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలు స్థానిక పిఎం రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దరువూరి నాగేశ్వరావు, ఎం ఏ ఎం గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ దాసరి కోటేశ్వరావు విద్యా కేంద్రం జూనియర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ నిమ్మగడ్డ చిట్టిబాబు పాల్గొన్నారు. ఎంపికలు పల్నాడు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫిజికల్ డైరెక్టర్ పి.శివరామకృష్ణ, రమాదేవి, మెహబూబి పాల్గొన్నారు.

బాలురు జట్టు

వి.అబుత్ కుమార్,జి.తేజ,కె. గోవర్ధన, ఎస్.శివ, రాముడు, వాసు,శ్రీహరిషేక్, ఆశిక్ ఆలీ, వి. రామకృష్ణ నాయక్, వెంకట్‌నాయక్, ఎన్.శివరాం, వై.మనీ, ఎం.ప్రసన్న, నాగుల్ మీరా, మసాంబ, ఏ.గోపి, రాఘవ, ఎం.వెంకీ, ఋషి,ఏ.జయ ప్రకాష్,

బాలికల జట్టుకు

ఏం.కావేరి,జె.లక్ష్మి, డి.కృష్ణశ్రీ,కే.దివ్య,కే.ఎల్.సరిత ఎల్.నాగ మల్లేశ్వరి పి.తిరుపతమ, జి.రూప, ఏ.విగ్నేశ్వ పి. స్.ప్రవంతి ఎన్.పుష్పలత, ఏ.భవాని, ఎన్.శ్రావణి, ఎస్. భరిత, ఎస్.అక్షయ, డి.శ్రావణి, జె.నవ్య, డి.అశ్విని ఎంపికయ్యారు.

రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు

పెదకూరపాడులో భారీ వర్షం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలో రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. శనివారం 25 ఎంఎం కురిసింది. ఆదివారం ఉదయం నుండి తీవ్రమైన ఎండ కాచింది. మూడు గంటల నుండి మబ్బులు ప్రారంభమయ్యాయి. నాలుగు గంటల నుండి వర్షం పెద్ద ఎత్తున రెండు గంటల పాటు కురిసింది. 45 ఎంఎం వర్షం నమోదయింది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక నీరు రోడ్డుపైన ప్రవహిస్తోంది. దీంతో రోడ్లు దెబ్బతింటున్నాయి. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా మంగళగిరి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇళ్ల స్థలం వెంటనే మంజూరు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ కోరారు. ఆదివారం తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్లో సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శుల విస్తృత సమావేశం దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ మేరకు పేదలకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలనే చర్చ ఇటు మంత్రి వర్గంలో, అటు ప్రభుత్వ అధికారుల్లో చర్చ జరగటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే అధికారు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

లు కు మంత్రి పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళగిరి నియోజక వర్గంలోని సుమారు 25వేల మంది ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఇటీవల అధికారు లు పేదలకు టిడ్కో గృహాలు నిర్మించి ఇస్తానని లీక్ లీకులు వదులుతున్నారని చెప్పారు. టిడ్కో గృహాల్లో నివాసముంటున్నవారు అనేక ఇబ్బందులు పడుతున్న సంగతిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. మొదట్లో ఏదైతే హామీ ఇచ్చా రో ఆ మాటకు కట్టుబడి రెండు సెంట్లు స్థలం ప్రతి పేదవాడికి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. పరిశ్రమల

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

పేరుతో పెట్టుబడిదారులకు వేలాది ఎకరాలు బలవంతంగా సేకరించి, కట్టబెడుతున్న ప్రభుత్వం, పేదల ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి వచ్చేసరికి చేతులు రావడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదల పట్ల పక్షపాతం చూపిస్తుందని అనడానికి ఇదే నిదర్శనం అని చెప్పారు. ఈనెల 26వ తేదీ అర్హులైన వారందరూ ఇళ్ల స్థలాలు అర్జీలు తీసుకొని సిపిఎం ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఎమ్ టి ఎం సి కార్పొరేషన్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి బూరగా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇళ్లలోకి చేరిన వరద నీరు

వాననీటితో విజ్ఞానపురం కాలనీలో ఇక్కట్లు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

స్థానిక కార్మెల్ మాత గుడి వెనుక ఉన్న విజ్ఞానపురం కాలనీలో నివాసులు వర్షం పడినప్పుడల్లా నీరు ఇళ్లల్లోకి చేరి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఈ సమస్యను పరిష్కరించమని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని దీనివల్ల అనేక రోగాల బారిన పడుతున్నా మని స్థానిక ప్రజలు తెలిపారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాజేంద్ర ప్రసాద్

నవంబర్‌లో జాతీయ సాంస్కృతికోత్సవాలు

ప్రజాశక్తి - గుంటూరు

సమాజ మనుగడకు సాహిత్యం, కళలు దోహదం చేస్తాయని డాక్టర్ పట్టాభి కళాపీఠం వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట ఎస్.హెచ్.వో హాలులో జాతీయ సాంస్కఅతిక ఉత్సవాల కరపత్రాలను సాహితీవేత్తలతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు మల్లెతీగ సాహిత్యసేవాసంస్థతో కలిసి రచయితలు, కళాకారులు, కార్టూనిస్టుల కోసం నవంబర్‌లో విజయవాడలో ఒక గొప్ప సాహిత్య సాంస్కఅతిక సంబరం చేయడం నేటి అవసరంగా భావిస్తున్నానన్నారు. ఈ వేదికను ఔత్సాహికులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఉత్సవాల కమిటీ గుంటూరు పట్టణ కార్యదర్శి బండికల్లు జమదగ్ని మాట్లాడుతూ ఎలాంటి రుసుమూ లేకుండా ప్రతినిధులందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని, ముందుగా పేరు నమోదు చేసుకుని వేడుకల్లో పాల్గన్నవారికి సత్కారం చేస్తామన్నారు. malleteega.sss@gmail.com ఈమెయిల్‌కు పేరు, వివరాలు పంపి నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9246415150, 83329 03156 నెంబర్లలో సంప్రది ంచా లన్నారు. కార్యక్రమంలో మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ, ఉపాధ్యక్షుడు చొప్పా రాఘవేంద్రశేఖర్, సింగర్ ఎన్.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

పిడుగుపాటు మృతుల కుటుంబాలకు సిపిఎం పరామర్శ

ప్రజాశక్తి - పెదనందిపాడు

శనివారం పెదనందిపాడు మండలం అన్నపర్రు గ్రామంలో కూలి పనికి వెళ్ళి వస్తుండగా పిడుగుపడి మరణించిన దేవరపల్లి సామ్రాజ్యం, తన్నీరు నాగేంద్రం కుటుంబ సభ్యులను సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘం నాయకులు జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర ఆదివారం అన్నపర్రు లోని మృతుల ఇళ్ళకు వెళ్ళి పరామర్శి ంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిక్కుడుచేలో కలుపు తీసేందుకు ముగ్గురు కూలీలు వెళ్ళగా మధ్యాహ్నం వర్షం వచ్చిందని, పని చేయడానికి వీలులేక ఇంటికి బయలుదేరారని, వారిలో ఒకరిని రోడ్డున వెళుతున్న ఒక వ్యక్తి మోటారు సైకిల్ పై ఎక్కించుకు వెళ్ళారని మృతుల కుటుంబీకులు చెప్పినట్లు తెలిపారు. మిగిలిన ఇద్దరు నడిచి వస్తుండగా హఠాత్తుగా పిడుగుపడి దేవరపల్లి సామ్రాజ్యం, తన్నీరు నాగేంద్రం అక్కడికక్కడే మృతి చెందినట్లు

మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

కుటుంబీకులు చెప్పారన్నారు. సామ్రాజ్యం భర్తకు పక్షవాతం వచ్చి మంచంలో ఉన్నాడని తెలిపారు. నాగేంద్రం భర్త కూడా అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడని, కుమార్తెకు మతిస్తిమితం లేక వివాహం జరగక తల్లిదండ్రులు వద్దనే ఉందని తెలియజేశారు. రెండు కుటుంబాల వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి వారికి అండగా ఉండాలని సిపిఎం పెదనంది పాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు కోరారు.

అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు

ఫణీంద్రబాబుకు పాన్ ఇండియా ఐకాన్ అవార్డు

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక విజేత ఐఐటి స్కూల్లో డ్రాయింగ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పొన్నపల్లి ఫణీంద్ర బాబుకు పాన్ ఇండియా ఐకాన్ టీచర్ అవార్డు 2025 అందుకున్నారు. ఆదివారం గుంటూరు నగరంలోని నెక్స్ జనరేషన్ స్కూల్లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఫణీంద్ర బాబు మాట్లాడుతూ ఈఅవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, గత 19 సంవత్సరాలుగా డ్రాయింగ్ టీచర్‌గా అనేక పాఠశాలల్లో పనిచేసి ఎంతోమంది విద్యార్థులకు జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో బహుమతులు తీసుకురావటానికి కృషి చేశానని చెప్పారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ సందర్భంగా ఫణింద్రబాబుకు పలువురు అభినందనలు తెలిపారు.

కళాకారులు తయారు కావాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రతి ప్రజా సంఘంలోనూ కళాకారులు తయారు కావాలని, అదే ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావు, సన్యాసిరావుకు అర్పించే నిజమైన నివాలని సిఐటియు జిల్లా నాయకులు వై.నేతాజీ చెప్పారు. ఆదివారం ప్రజా కళాకారులు గరికపాటి రాజారావు, సన్యాసిరావుల సంస్మరణ సభ తాడేపల్లి మేక అమలా రెడ్డి భవన్లో ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా నాయకులు ఆర్ వి రాఘవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వై నేతాజీ మాట్లాడుతూ యువతి యువకులను కళా రంగం వైపు తీసుకురావడానికి కఅషి చేయాలని కోరారు. సమాజంలో జరుగుతున్న ఇతివఅత్తాలను తీసుకుని, నాటికలను తయారుచేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. కళా రూపాలు ద్వారా పాలకులు చేస్తున్న అన్యాయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాలకు ఎటువంటి సౌకర్యాలు లేని ఆ రోజుల్లో, మోకాళ్ళు లోతు బురదలో వెళ్లి ప్రజలను కళా రూపాల ద్వారా చైతన్య వంతం చేసిన డాక్టర్ గరికిపాటి, సన్యాసిరావు ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. ముందుగా గరికపాటి రాజారావు, సన్యాసిరావుల చిత్రపటాలకు వై.నేతాజీ, దొంతిరెడ్డి శ్రీనివాస్‌కుమారి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, గాదె సుబ్బారెడ్డి, వేముల దుర్గారావు, నారిన నాగేశ్వరరావు, ఎ. చెవిరిభర్తలో, కె.మేరీ, వై.బర్నబాస్, కె.బాబురావు, బి. రామారావు, వి.శాస్త్రి, బి.ఏసయ్య తదితరులు పాల్గొనారు.

ప్రకృతి వైద్యంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

ప్రజాశక్తి - గుంటూరు

ప్రకృతి వైద్యం శరీరాన్ని సహజంగా సమతుల్యంగా ఉంచేలా పనిచేస్తుందని, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందని, జీవన శైలి మార్పులను సూచిస్తుందని గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ ఎం.ఉమాసుందరి అన్నారు. అవగాహన కార్యాలయంలో ఆదివారం యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ ఉమాసుందరి మాట్లాడుతూ ప్రకృతి వైద్యం కేవలం చికిత్స మాత్రమే కాదని, ఇది ఒక జీవన విధానం అని, ఇది రోగాల నివారణ, ఆరోగ్యం పెంపొందించటంపై దృష్టి పెడుతుందని చెప్పారు. శాస్త్రీయ దృష్టితో సహజ మార్పులను ఉపయోగించి శరీరాన్ని సమతుల్య స్థితిలో ఉంచే లక్ష్యంతో పనిచేస్తుందని చెప్పారు. తొట్టి స్నానాలు, మట్టి స్నానాలు, మట్టి చికిత్స, ఎనిమా, వ్యాయామం, యోగాసనాలతో అనేక వ్యాధులు నయం అవుతాయన్నారు. డాక్టర్ చంద్రమౌళిక మాట్లాడుతూ ప్రకృతి వైద్యం రోగనిరోధక శక్తిని పెంచటం, వ్యాధి రాకుండా ఉండేలా జీవనశైలి మార్పులు, సరైన ఆహారం, వ్యాయామం మొదలైన మార్గాలను సూచిస్తుందన్నారు. సభలో డాక్టర్ ఎం.ప్రసన్నకుమార్, ప్రకృతి జీవన విధానం ప్రచారకులు వివి.రావ్, రాడికల్ హ్యూమనిస్టు నాయకులు కె.చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు. డాక్టర్ ఉమాసుందరిని అవగాహన సభ్యులు సత్కరించారు.

చెరువును తలపిస్తున్న రహదారి

ముంచెత్తిన వాన

ప్రజాశక్తి - దుగ్గిరాల

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అనేక గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి మండల కేంద్రం దుగ్గిరాల సుగాని కాలనీలో నీళ్లు నిలిచాయి మోరంపూడి తదితర గ్రామాలలో సైతం నీరు నిలిచాయి. క్లౌడ్ బరస్ట్ తరహా లోని కేవలం అరగంటలో కుండపోత వర్షం కురుస్తుంది. దీనికి తోడు కరెంట్ కట్ అవటంతో రాత్రిపూటలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. అల్పపీడన ద్రోణి ప్రభావంతో నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన బులిటిన్‌తో ప్రజలు రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకై నిరంతరం కఅషి చేయాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కోరారు. ఆదివారం గుంటూరులోని ఏసీ కళాశాల అసెంబ్లీ హాలులో ఎన్ఎమ్ఎమ్ఎస్ శిక్షణ తరగతులు నిర్వహించారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులో మద్యానికి అలవాటు పడితే భవిష్యత్తులో వ్యసన పరులుగా మారి అనారోగ్యం పాలవుతారని తెలిపారు. మత్తు పానీయాలతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, కుటుంబాలు విచ్ఛిన్నమౌతున్నాయని, శరీర అవయవాలు దెబ్బతిని రోగనిరోధక శక్తి తగ్గుతుందని వివరించారు. పొగ త్రాగడంతో క్యాన్సర్, ఊపిరితిత్తుల సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని వివరించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని, లక్ష్య సాధనకు కృషి చేయాలని, చిన్న వయసు నుండే ఆరోగ్య నియమాలను పాటిస్తూ జీవన ప్రమాణాలను పెంపొం దించుకోవాలని కోరారు. ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్, మానవత కార్యదర్శి కె.సతీష్ మాట్లాడుతూ

మాట్లాడుతున్న లక్ష్మణరెడ్డి

తాము నిర్వహిస్తున్న శిక్షణలో 30 మంది శిక్షకులు సేవలందిస్తున్నారని, ప్రతి ఆదివారం ప్రారంభంలో నిష్ణాతులతో సామాజిక, ఆర్థిక, సాంస్కృ అంశాల పట్ల ఉత్తేజ భరితమైన ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. గత ఏడాది నిర్వహించిన శిక్షణలో 300 మంది పాల్గొన్నరని, 80 మంది ఎంపికయ్యారని, కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ. 12 వేలు చొప్పున నాలుగేళ్ల పాటు అందించే ఉపకార వేతనాన్నీ పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకులు ప్రకాష్, మానవత స్వచ్ఛంద సేవ సంస్థ నేతలు టి. ధనుంజయ రెడ్డి, ఉప్పల సాంబశివరావు, చావ లక్ష్మి సామ్రాజ్యం, ఉమామహేశ్వరరావు, చంద్ర మౌళి రెడ్డి ప్రసంగించారు

కవి కమలారామ్‌కి 'సాహితీ కిరీటి అవార్డు'కు ఆహ్వానం

ప్రజాశక్తి - వినుకొండ

కమలారామ్

అంతర్జాతీయ సాహితీ సంస్థ 'శ్రీ శ్రీ కళావేదిక వ్యవ స్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన 'సాహితీ కిరీటి 'పుర స్కారానికి వినుకొండ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య గౌరవాధ్యక్షులు రచయిత జి. కమలారామ్‌ని ఎంపిక చేసి ఆహ్వానం పంపామని తెలిపారు. సెప్టెంబర్ 28న హైదరాబాదులో నిర్వ హించే "తెలుగు సాహితి పట్టాబిషేకం మహోత్సవాల సందర్భంగా జరిగే కార్యక్రమంలో అవార్డును అందిస్తామని ఈశ్వరి తెలిపారు. 'సాహితీ కిరీటి' అవార్డుకు ఎంపిక చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక వారికి కమలా రామ్ ధన్యవాదాలు తెలిపారు. సాహితీ కిరీటి అవార్డుకు ఎన్నికైన కమలా రామ్‌ని మిత్రులు, కవులు, జన విజ్ఞాన వేదిక నాయకులు, జాషువాసమాఖ్య సభ్యులు అభినందించారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించండి

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని కెజిబివి పాఠశాలను ఆదివారం తహశీల్దార్ కిరణ్ కుమార్ సందర్శించారు. సరుకుల స్టాక్ రిజిస్టర్, రికార్డులను పరిశీలించి, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వసతలు,ఆరోగ్య పరిస్థితులును విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థినులకు ఆరోగ్యశాఖ ద్వారా ప్రతి నెల చెకప్ జరుగుతుందా లేదా అని అడిగారు. విష జ్వరాలు ప్రబలుతున్నాయనీ, విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలని, దోమ కాటుకు దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల సిసి కెమెరాలు పరిశీలించారు. వీరి వెంట ఎంఈవో అల్లి సురేష్ ఉన్నారు.

సత్రశాల ఆలయాన్ని సందర్శించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రెంటచింతల

విశ్వామిత్రుడు తపస్సు చేసిన ప్రాంతంగా ఖ్యాతి చెందిన సత్రశాలలోనే శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఆదివారం గురజాల ఆర్డీవో మురళీకష్ణ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాశస్త్యాన్ని ఈవో రామిరెడ్డి ఆర్డీవోకు వివరించారు. అనంతరం పూజారి శర్మ ప్రత్యేక ఆశీర్వచనాలతో ఆర్డిఓ దంపతులకు పూజా కార్యక్రమాలు చేశారు వీరి వెంట వీఆర్వో శ్రీనివాసరావు ఉన్నారు.

అనుసూయ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణంలోని 22వ వార్డులోని మాజీ కౌన్సిలర్ దేవళ్ళ అనుసూయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం పరా మర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఆయన సూచించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరి మధుయాదవ్, వజ్రంనాయక్ ఉన్నారు.

రాజధానిపై జగన్‌కు స్థిరత్వం లేదు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రాజధానిపై జగన్‌రెడ్డికి ఒక స్థిరత్వం లేదని, అమరావతి పరిరక్షణ ఉద్యమాన్ని జగన్ ఎంతగా అణిచేయాలనుకున్నాడో అందరికి తెలుసనీ, ఇప్పుడు మళ్ళీ జె-టర్న్ తీసుకోవడం వెనుక ఏదో కుట్ర ఉందని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దష్టిలో పెట్టుకుని జగన్ అమరావతి పై మరో జగన్నాటకానికి తెర తీశాడని, 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని అని, తన నివాసం ఇక్కడే ఉందని ప్రజలను నమ్మబలికాడన్నారు. అధికారంలోకి రాగానే, మాట మార్చేసి మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెర తీశాడని వెల్లడించారు. తిక్కకొండలు, బొట్టు కోటేశ్వరరావు, దుర్భాగుల ప్రసాదరావు, పిన్నంశెట్టి కృష్ణ, రఫీ, గుండాల శ్రీను, మస్తాన్ రావు, దుర్గారావు పాల్గొన్నారు.

వున్నం వేణుగోపాలరావును అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఇంజనీరింగ్ పితామహుడు 'మోక్షగుండం'

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

యువ ఇంజనీర్లకు స్ఫూర్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. ఆదివారం మాచర్ల మండలంలోని అలుగు రాజుపల్లి న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఇంజనీరింగ్ డే కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మట్లాడారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీలో పాల్గొన్నారు. కడు పేదరికంలో జన్మించిన జన్మించి, 30 దేశాల ఇంజనీర్లకు మార్గదర్శిగా నిలిచిన మేటి ఇంజ నీరు మోక్షగుండం అని వివరించారు. గొప్ప సాంకేతిక నిపుణులు అని గుర్తు చేశారు.. అనంతరం ఇంజనీర్లును ఎమ్మెల్యే జూల కంటి సన్మానించారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు యాదవ్, గుండాల శ్రీను యాదవ్, కళాశాల కార్యదర్శి జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రముఖ సివిల్ ఇంజనీరు కోటేశ్వర రావు, పాల్గొన్నారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి - బెల్లంకొండ

రెండు దశాబ్దాలుగా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న రామాంజనేయపురం, వెంకటాయపాలెం గ్రామాలకు బిటి రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయడంతో అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మరోసారి నిరూ పితమైందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలోని రామాంజనేయపురం, వెంకటాయ పాలెం గ్రామాలకు రెండు దశాబ్దాలుగా రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఇపుడు వారికి కూటమి ప్రభుత్వం మోక్షం కలిగించిందని తెలిపారు. బెల్లంకొండ నుండి రామాంజనేయపురం మీదుగా వెంకటాయపాలెం వరకు 9 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్ల 50 లక్షలను ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వెల్లడించారు. రోడ్డుపై గత ప్రభు త్వం కనీసం తట్ట మట్టి కూడా వేయ లేదన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఈ రహదారి నిర్మాణంపై నిరంతరం కృషి చేస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందించి నిధులు మంజూరు చేసింది అని తెలిపారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

సంగం డెయిరీ విజయప్రస్థానం దేశంలోనే పాడి పరిశ్రమలో అందరికీ ఆదర్శమని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కొనియాడారు. పాడిరైతులకు మంచి ధరలు, అనుబంధ సేవలు, ఏటా బోనస్ సహా అనేకాంశాల్లో సంగం ప్రతి అడుగు నిదర్శనమన్నారు. ఈపూరు మండలం చిట్టాపురంలో చీఫ్ విప్, జీవీ, సంగం డెయిరీ ఛైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పర్యటించారు. తౌలుత గ్రామంలో నిర్మించిన గ్రామ సచి వాలయం భవనాన్ని ప్రారంభించారు అనంతరం 102 మంది సంగంపాల ఉత్పత్తిదారులకు రూ.6,22,330 ప్రోత్సాహక సొమ్ము పంపిణీ చేశారు. ఆంజనేయులు మాట్లా డుతూ సంగం డెయిరీ మార్కెట్ ఎలా ఉన్నా స్థిరంగా రైతు లకు అండగా నిలిచిందన్నారు. ఏటా బోనస్ ఇవ్వడంలో చొరవ చూపించిందన్నారు. నరసరావుపేట డివిజన్‌లో 300 పాల శీతలీకరణ కేంద్రాలు ఉంటే దానికి రూ.2.76 కోట్లు ఇచ్చారని తెలిపారు. అంతకు ముందు సంగం డెయిరీ టర్నోవర్ రూ.200 కోట్ల వరకే ఉందని కానీ ఆయన బాధ్యతలు తీసుకున్నాక ప్రస్తుతం సుమారు రూ.2,200 కోట్లకు పెంచారన్నారు. పాడి రైతులకు గిట్టుబాటు ధరతో పాటు ఎన్నో సేవలు చేస్తున్నారని, బీమాసొమ్ములో రైతులు 40శాతం చెల్లిస్తే డెయిరీ యాజమాన్యం 60శాతం చెల్లిస్తుందన్నారు. ధూళిపాళ్ల వీరయ్య చౌదరి పేరుతో పెట్టిన ఆస్పత్రిలో ఫీజు తీసుకోకుండా ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఆశించే వారంతా సంగం డెయిరీలో సభ్యులుగా చేరాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, సంఘం డెయిరీ పాలకవర్గ సభ్యులు, ఏరియా డైరెక్టర్ గడిపూడి ఆంజనే యులు, నరసరావుపేట పాలశీతలీకరణ జోనల్ మేనేజర్ కాట్ర నరేష్, వినుకొండ పాలశీతలీకరణ జోనల్ మేనేజర్ జానకీ రాం, చిట్టాపురం పాలఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు రామారావు, కార్యదర్శి వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

సాగర్ కుటుంబాన్ని ఆదుకోండి

ప్రజాశక్తి - నకరికల్లు

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల వికలాంగుడిగా మారిన సాగర్‌బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేజర్ల గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు పిచ్చారావు, పిడిఎం జిల్లా అధ్యక్షులు మస్తాన్ వలి మాట్లాడుతూ వర్లసాగర్ బాబు కరెంటు మీటర్ రీడిం గ్ పనులు చేసుకుంటూ జీవిస్తుంటాడు. పెద్ద కొదమగుండ్ల గ్రామంలోని లైన్ మెన్, వెంకటేశ్వర్లు, పరబ్రహ్మాచార్యులు, ఇరువురు కలిసి గ్రామంలో జరుగుతున్న రథోత్సవం సంద ర్భంగా విద్యుత్ స్తంభం ఎక్కివైర్లు కట్ చేయాలని సాగర్ బాబును బలవంతం చేశారు. వైర్లుకట్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఘటన జరిగిన తర్వాత విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో సంబంధిత విష యాన్ని కలెక్టర్‌కు అర్జీ రూపంలో అందజేసిన సమస్య పరి ష్కారం

దీక్షలను ప్రారంభిస్తున్న పిచ్చారావు

కాకపోవడంతో తన అత్త గారి ఊరైన చేజర్లలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని తెలిపారు. సాగర్ బాబుకు న్యాయం జరగకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీలో భాగంగా ఆదివారం వినుకొండ చీఫ్ విప్ తన కార్యాలయంలో 204 మంది లబ్ధిదారులకు రూ.కోటి 20 లక్షల 68 వేల 518ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నామని చెప్పారు. రూ.25 లక్షలతో ఆరోగ్య బీమా తెస్తున్నారని, ఇకపై ఖరీదైన వైద్య సేవలకు కూడా ఎవరు భయపడాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఒక కుటుంబానికి అవసరమయ్యే దాదాపు అన్ని రకాల వైద్యసేవలు ఇకపై ఉచితంగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయానికి స్మార్ట్ రేషన్ కార్డులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తహశీల్దార్ కార్యాలయానికి చేరిన స్మార్ట్ రేషన్‌కార్డులు

స్మార్ట్ రేషన్‌కార్డులు సత్తెనపల్లి తహశీల్దార్ కార్యాలయా నికి చేరాయి. గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫోటోతో రేషన్ కార్డులు పంపిణీ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాత రేషన్ కార్డులు స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టింది. వీటిని జిల్లాల వారీగా పంపిణీ చేస్తున్నారు. సుమారు 40వేలు స్మార్ట్ రేషన్‌కార్డులు తహశీల్దార్ కార్యాలయానికి చేరాయి. వీటిని గ్రామ పట్టణ సచివాలయాల ద్వారా లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ కె ఎస్ చక్రవర్తి తెలిపారు.

దీక్షలకు మద్దతు తెలిపిన భాను ప్రసాద్

పరిహారం చెల్లించే వరకూ పోరాటం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వాడరేవు -పిడుగురాళ్ల నాలుగు వరుసల రహదారి అభివృద్ధిలో భూములు కోల్పోయిన పసు మర్రు, బొప్పూడి రైతులు తమకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించే వరకు పోరాటం ఆపమని బొప్పూడి వద్ద పనులు జరగనివ్వకుండా రహదారిపై 15 రోజులుగా నిరసన దీక్షను కొనసాగిస్తున్నారు. లోక్ సత్తా పార్టీ రాష్ట్ర నాయకుడు మాదాసు భాను ప్రసాద్ వారికి ఆదివారం మద్దతు తెలిపారు. అనం తరం మాట్లాడుతూ నేషనల్ హైవే వారు తక్షణమే చిన్న, సన్నకారు రైతులు కోరిన విధంగా న్యాయబద్ధమైన పరిహా రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు దిగివచ్చి వారికి న్యాయం చేయాలన్నారు. దేశాభివృద్ధికి భూమి ఇచ్చి రైతులు త్యాగం చేశారన్నారు. వారికి ఇచ్చే పరిహారంలో తాత్సారం చేయడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో గుంటు హరి బాబు, రైతులు నిరసనలో పాల్గొన్నారు.

పేద పిల్లలకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో యేసుతో సహవాసం గ్రూప్ సభ్యుల పిల్లలు లేఖన్ దత్త, జశ్వంత్ జన్మదిన వేడుకలను పాస్టర్ ప్రసన్న బాబు, జాన్‌వెస్లీ సహకారంతో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోషిణి సర్వింగ్ సొసైటీని పేద పిల్లలకు ప్యాడ్లు, పుస్తకాలు, పెన్నులు అందించి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ రఫాని, విశిష్ట అతిథిగా అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా పిల్లలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ రోషిణి సర్వింగ్ సొసైటీ సేవలను కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువు కోవాలని కోరారు. సంస్థ ఆర్గనైజర్ ఎస్ కే జిలాని యేసుతో సహవాసం గ్రూప్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తరెడ్డిపాలెంలో వైద్యాధికారుల పర్యటన

గ్రామంలో పర్యటిస్తున్న వైద్యాధికారులు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని కొత్త రెడ్డిపాలెం గ్రామం తీవ్ర జ్వరలతో ప్రబలి పడకేసింది. సాధారణ జ్వరాలు కంటే కాస్త ఎక్కువగా నమోదవుతున్నాయని అధికారులు తెలుపుతున్నారు. కాలానుగుణంగా వచ్చే జ్వరాలు అయినప్పటికీ వీటి ప్రభావం ఎక్కువగా ఉండటంతో దీంతో ప్రజలు భయ బ్రాంతులకు గురవుతునన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ఆశాలు, ఏఎన్ఎంలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పి) సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు గ్రామంలో పర్యటించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు. చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వున్న కొత్త రెడ్డిపాలెంలో సాధారణ శాతం కంటే ఎక్కువ సంఖ్యలో జ్వరాలు నమోదు కావడంతో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులను అలెర్ట్ చేశామన్నారు. రెండు నెలల క్రింతం ఒక వ్యక్తి తీవ్ర జ్వరంతో మృతిచెందారని, దీంతో గ్రామంలో వదంతులు వ్యాప్తి చెందాయని తెలిపారు. గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 4వ తేదీ నుండి ఇప్పటి వరకు 56 మంది జ్వరం బారిన పడ్డారని, విషజ్వరాలు ఉన్నాయేమో అనే కోణంలో వారి నుండి బ్లడ్ శాంపిల్స్ తీసినట్లు తెలిపారు. ఐదుగురికి స్టేఫైలో కోకై ఉన్నట్లు తేలిందన్నారు. ఇవి కాలానుగుణంగా వచ్చే సాధారణ, జలుబు సంబంధించి లక్షణాలు మాత్రమే అని, ఇవికూడా ప్రమాదకరం కాదని వివరించారు. తురకపాలెంలో కనపడిన లక్షణాలు కొత్తరెడ్డిపాలెంలో ఏమైనా ఉన్నాయా అని విలేకరులు అడిగిన సమాధానానికి ఇక్కడ అలాంటి లక్షణాలు ఏమి కనిపించలేదని అన్నారు. అయితే మెలాయిడోసిస్ బ్యాక్టీరియా లక్షణాలు ఏమైనా ఉన్నాయేమో అనే అనుమానంతో బ్లడ్ శాంపిల్స్ తీయడం జరిగింది. రక్త పరీక్షల్లో మెలాయి డోసిస్ బ్యాక్టీరియా లక్షణాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ యు. ఊర్మిళ, డాక్టర్ట శైలజ, డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్ , పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, స్వచ్ఛ భారత్ మిషన్ మండల్ కోఆర్డినేటర్ జి.ప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మున్సిపల్ వాటర్ ఫిల్టర్ బెడ్ వెనక ఉన్న ముక్తినాథ్ వఅద్దుల ఆశ్రమంలో టీడీపీ నాయకులు ఆరుద్ర బోయరాజు వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక తులసీ వనం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరిరావు, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు సుఖమంచి గిరిబాబు, నాయకులు చీకుల వెంకటేశ్వరరావు, పిల్లెళ్ళ నాగరాజు, తాడిబోయిన శ్రీకాంత్, గోపాల్, అందే శ్రీకాంత్, కూరాకుల గోపి, పీడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల పద్మారావు సంస్మరణ సభ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పోలీస్ కాల్పులకు బలైన విజయవాడ నగర సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి కంచర్ల కోటయ్య కుమారుడు పద్మారావు సంస్మరణ సభ ఆదివారం కొలను కొండలో జరిగింది. సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్ర మంలో పలువురు రాజకీయ పార్టీ నాయకులు ప్రముఖ న్యాయ వాదులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయ వాది గౌతమ్ రెడ్డి, విజయవాడ బార్ అసోసియేషన్ నాయ కులు చలసాని అజయ్ కుమార్, అధ్యక్షులు బాషా, నాయకులు విష్ణు, విజయవాడ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, రాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పెరిగిన పిచ్చి మొక్కులు

పిచ్చి చెట్లను తొలగించరూ..

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఇందిరానగర్ తూర్పు వైపున ఆరవ ఏపీఎస్పీ బెటాలియన్ ఫెన్సింగ్ వేసి ఉన్నారు. ఫెన్సింగ్ లోపల విపరీతమైన పిచ్చి మొక్కలు మొలసి అడవిని తలపిస్తున్నాయి. దీనివలన ఇందిరానగర్ ప్రాంత ప్రజలు ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నారు. పెరిగిన పిచ్చి మొక్కల వలన ఇలలోనికి పాములు, తేళ్ల వస్తున్నాయని ఆ ప్రాంత నివాస ప్రజలు వాపోతున్నారు. అనేక పర్యాయాలు ఏపీఎస్పీ ఉన్నతాధికారుల దృష్టికి, మంగళగిరి కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్ర క్వెస్ట్ ఫర్ ఒలింపిక్ గోల్డ్‌పై సదస్సు

మాట్లాడుతున్న క్రీడా భారతి, ఇస్కా స్పోర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి జయభేరి అపార్ట్‌మెంట్ సముదాయంలో ఇస్కా ఫౌండేషన్, క్రీడా భారతి ఆధ్వర్యంలో ఆంధ్ర క్వెస్ట్ ఫర్ ఒలింపిక్ గోల్డ్‌పై ఆదివారం సదస్సు జరిగింది. సదస్సులో క్రీడాకారులు, కోచ్‌లు, మాజీ క్రీడా కారులు, క్రీడా భారతి సభ్యులు, ఇస్కా స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇస్కా స్పోర్ట్స్ ఫౌండర్ సునీల్ మాట్లాడుతూ క్రీడల్లోని నాలుగు రంగాల్లో అభివృద్ధిపరిస్తే 2036లో జరిగే ఒలంపిక్స్‌లో ఆంధ్రప్రదేశ్ నుండి బంగారు పతకం సాధించేందుకు అవకాశం ఉందన్నారు. దీనికి క్రీడ భారతి ప్రభుత్వం సహకారంతో కొన్ని క్రీడలను దత్తత తీసుకుని ప్రైవేట్ సెక్టార్‌తో కలసి క్రీడాకారులను తీర్చి దిద్దనునట్టు తెలిపారు. సదస్సులో క్రీడలకు సంబంధించిన ప్రముఖుల సలహాలతో ప్రభుత్వానికి ఒక నివేదిక ఇవ్వనునట్టు తెలిపారు. కార్యక్రమంలో క్రీడా భారతి జనరల్ సెక్రటరీ చంద్ర శేఖర్ జగుదర్, ఇస్కా స్పోర్ట్స్ ఫౌండర్ సునీల్, క్రీడా భారతి ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ ధనుంజయ్ రెడ్డి, బాలలత, సిఐబి డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఫిరంగిపురం మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల టీడీపీ నూతన కమిటీని ఆదివారం ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నేత మండవ చిన్న నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా యువ నాయకుడు బందనాథం.సతీష్ నియమితులయ్యారు. గుంటూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు సి.మధు ఈ నియామకాలను అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి సి.మధు మాట్లాడుతూ "అనుభవం, యువశక్తికి సమ ప్రాధాన్యం ఇవ్వాలన్న పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈనియామకాలు జరిగాయి. మండవ చిన్న నరసింహారావు రాజకీయ అనుభవం, బందనాథం సతీష్ చురుకైన అనుభవం ఫిరంగిపురం మండలంలో పార్టీకి కొత్త ఊపునిస్తాయని తెలిపారు. పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మండవ చిన్న నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బందనాథం సతీష్ మాట్లాడారు. పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు నూతన అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు.

వేజెండ్ల పిఎసిఎస్ చైర్మన్‌గా షేక్ రియాజ్ ఆలీ

అభినందిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల, చైర్మన్ షేక్ రియాజ్ ఆలీ

ప్రజాశక్తి - చేబ్రోలు

వేజెండ్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్‌గా షేక్ రియాజ్ ఆలీ ఎన్నికయ్యారు. ఈమేరకు రియాజ్, డైరెక్టర్లు చందు శ్రీరాములు (జనసేన మండల పార్టీ అధ్యక్షులు), తోట శివమణికంఠ (చేబ్రోలు పంచాయితీ పదవ వార్డ్ మెంబర్) స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. రైతులను, సొసైటీని సమన్వయం చేసుకుంటూ రైతులను మరియు పరపతి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. చైర్మన్, కమిటీ సభ్యులు నూతన కమిటీలో అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి మనోహర్

బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - తెనాలి

ఇటీవల మృతిచెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యురాలు కన్నెగంటి ఝాన్సీ రాణి కుటుంబ సభ్యులు బీమా సొమ్మును మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం అందజేశారు. ఝాన్సీరాణి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. పార్టీ క్రియాశీలక సభ్యులకు వర్తించే ప్రమాద బీమా కింద రూ. 5 లక్షల చెక్కును ఆమె కుమారుడు కన్నెగంటి నాగార్జునకు అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అడపాల నాగేశ్వరరావు, జాకీర్ హుస్సేన్, గోగిరెడ్డి మానస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

285వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 285వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో బొందలపాటి నవనీతమ్మ, సూర్యప్రకాష్, వేము కొండా, ఉప్పు చిన్న రామాంజియ్యలు కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకుడు కూరపాటి స్టీవెన్, తుపాకుల నాగేశ్వరావు, వై.సాంబశివరావు, వై.సుబ్బారావు, షేక్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ ఇమాంబి, వై.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఇబ్రహీంకు సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మహమ్మద్ ఇబ్రహీంను ఆదివారం టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సత్కరించారు. దానబోయిన, నాయకులు ఇబ్రహీం ను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రుద్రు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, మురళి, తోట శ్రీను బాబు, కొల్లి వెంకట్రావు, రుద్రు నాగరాజు, కొత్త శ్రీనివాసరావు, చింకా కోటేశ్వరరావు, పేరుబోయిన వెంకటేశ్వరరావు, తోట రమేష్, శ్రీను, సురేష్, పణిదపు మల్లేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రంథాలయ అధికారులు

గాడిచర్ల హరిసర్వోత్తమరావుకు నివాళి

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, రచయిత, సంపాదకుడు, గ్రంథాలయోద్యమ నాయకుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు అని పలువురు కొనియాడారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆయన జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు గేరా మోహనరావు మాట్లాడుతూ ఆంధ్రులలో మొట్టమొదటి రాజకీయ ఖైదీగా పేరుగాంచిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు స్వాతంత్ర్య సమర యోధుడిగా, పత్రికా రచయితగా, సాహితీకారుడిగా, సంపాదకునిగా, గ్రంథాలయ ఉద్యమ నాయకులుగా తెలుగు జాతికి బహుముఖ సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. నేటి తరం యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తు పొందాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకులు డి.శివనాగేశ్వరరావు, వార్డు సభ్యులు వెలినేని శివయ్య, మంజుల, కొలగాని అంకారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, మహిళ మృతదేహం (ఇన్‌సెట్‌లో)

ఇంజెక్షన్ ఇచ్చాక మహిళ మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని హాస్పిటల్ వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నిర్లక్ష్యపు వైద్యంతో తమ బిడ్డను చంపేశారు అంటూ కుటుంబ సభ్యులు ఆందోళన చేసి హాస్పటల్ పై రాళ్ల దాడి చేసిన ఘటన ఆదివారం పట్టణంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రాజుపాలెం మండలం పెద నెమలిపురి గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ల భూలక్ష్మి(27) రెండు రోజుల క్రితం విషపురుగు కుట్టడంతో పట్టణంలోని విజయ నర్సింగ్ హెూమ్ నందు చేరారని రెండు రోజులు చికిత్స అనంతరం అంతా తగ్గిపోయిందని ఇంటికి వెళ్లిపోవచ్చు అని తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం సాయంత్రం సమయంలో వైద్య సిబ్బంది ఒక ఇంజెక్షన్ చేయాలి అని చెప్పి ఇంజెక్షన్ చేయగా భూలక్ష్మి ఒక్కసారిగా ఊపిరి ఆడటం లేదని తెలిపి స్పృహ కోల్పోయిందని వైద్య సిబ్బంది అనేక రకాలుగా ప్రయత్నించినప్పటికీ భూలక్ష్మి చనిపోయిందని తెలిపారు. కుటుంబ సభ్యులు బంధువులు హాస్పిటల్ వద్దకు చేరుకొని హాస్పటల్ అద్దాలు పగలగొట్టి ఆందోళన చేశారు. దీంతో వైద్యులు సిబ్బంది హుటాహుటిన హాస్పటల్ నుండి పరారయ్యారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ వెంకటరావు హాస్పటల్ వద్దకు చేరుకొని భూలక్ష్మి కుటుంబ సభ్యులు బంధువులతో మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు. వైద్యులతో మాట్లాడి కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. భూలక్ష్మి మఅతి చెందిన విషయం కూడా వైద్య సిబ్బంది చెప్పకుండా కొంతసేపు తాత్సారం చేశారని, విషయం తెలిసిన వెంటనే వైద్యులు కూడా హాస్పిటల్ వదిలి వెళ్లిపోయారని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మండల బుద్ధప్రసాద్

కొండవీడు రాజుల సాహిత్యసేవ మరువలేనిది

మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

14వ శతాబ్దం ఉత్తరార్ధం నుంచి నూరేళ్ల పాటు ఆంధ్ర ప్రాంతాన్ని అప్రతిహతంగా పరిపాలించిన కొండవీటి రాజులు, ఎర్రన్న, శ్రీనాథుడు మొదలైన కవి పండితులను ఆదరించడంతో పాటు స్వయంగా రచనలు చేసి సాహిత్య రంగాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గుంటూరులోని భారతీయ విద్యా భవన్‌లో కొండవీడు హెరిటేజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలకు అనే నాటకంపై కాటయ వేమారెడ్డి రచించిన కుమారగిరి రాజీయం అనే వ్యాఖ్యాన గ్రంధాన్ని బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ గ్రంధం కొండవీడు రాజుల సాహిత్య ప్రతిభా పాటవానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన చెప్పారు. సభకు డిఎన్ దీక్షిత్ అధ్యక్షత వహించారు. బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కాళిదాసు కావ్యాలకు వ్యాఖ్యాలను రచించిన కొలచల మల్లినాథసూరి, నాటకాలకు తొలి వ్యాఖ్యాలందించిన కాటయవేముడు వీరు ఇద్దరూ తెలుగువారు కావడం సాహితీవేత్తల అదృష్టమన్నారు. విశిష్ట అతిథి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ కొండవీడు పర్యాటంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ గత చరిత్ర, సంస్కృతిని నిర్లక్ష్యం చేస్తే సమాజం అభివృద్ధి చెందదన్నారు. కొండవీడు సాహిత్యాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావాలని ప్రభుత్వానికి సూచించారు. గ్రంథ సంపాదకుడు మోదుగుల రవికృష్ణ, కొండవీడు హెరిటేజ్ సొసైటీ కార్యదర్శి కల్లి శివారెడ్డి, కాజ సుబ్రమణ్యం, ఆవుల మురళీధర్‌రెడ్డి, సుశీల, కొల్లి అక్షయారెడ్డి పాల్గొన్నారు.

గుంటూరు జలమయం

- చెరువులను తలపించిన రోడ్లు
- ప్రజలు, వాహనదార్ల ఇక్కట్లు

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరులో ఆదివారం కురిసిన భారీ వర్షంతో జనజీవనం స్థంభించింది. రోడ్లు జలమయం అయ్యాయి. కంకరగుంట ఆర్‌యుబి, పరిసర ప్రాంతాలు, మూడు వంతెనల వద్ద భారీగా నీరు చేరటంతో వాహనాల రాకపోకలు నిలిచి, రోడ్లు చెరువుల్ని తలపించాయి. మూడు వంతెనలు, కంకరగుంట అండర్ బ్రిడ్జిలలోకి నీరు రావటంతో వాహనాలు ఫ్లైఓవర్ గుండా ప్రయాణించటంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సాయంత్రం 4 నుండి సాయంత్రం 7 గంటల వరకూ రోడ్లపై నీరు నిలిచి ఉంది. మూడువంతెనల వద్ద, పట్టాభిపురం ప్రధాన రహదారి, టిజెపిఎస్ కళాశాల వద్ద రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచింది. బ్రాడీపేటలోని పలు అడ్డరోడ్లలోనూ రాత్రి వరకూ నీరు నిలిచిపోయింది. కంకరగుంట గేటు వద్ద కృష్ణాశ్రమం నుండి బ్రాడీపేట 18 అడ్డరోడ్డులో, పీకలవాగుకు ఇరు వైపులా రోడ్లలో మూడు, నాలుగు అడుగుల లోతులో నీరు నిలిచింది.రోడ్డు కంటే ఎత్తుగా ఉన్న పలు అపార్ట్‌మెంట్లలోకిసైతం వర్షపునీరు చేరింది. ఇళ్లలో నుండి అడుగు బయట పెట్టడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం 6 గంటలకు వర్షం వెలిసినా రోడ్లపై నీరు తొలగిపోవటానికి రాత్రి 7 గంటల వరకూ పట్టింది. దీంతో ఆయా రహదారుల్లో గమ్యస్థానాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నీటిలో తడిచి వాహనాలు మొరాయించారు. వీధి వ్యాపారుల విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి.

ముగిసిన కూచిపూడి నృత్య ఉత్సవాలు

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక బఅందావన్ గార్డెన్స్, వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్ సహకారంతో కెఆర్‌కెఎం మెమోరియల్ అకాడమీ ఆధ్వర్యంలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న అమరావతి నఅత్యోత్సవాలు ఆదివారం ముగిశాయి. మూడవరోజు వైదేహి సుభాష్ సారధ్యంలో సాత్విక మణి ప్రసాద్, గాయత్రి చే భరతనాట్యం, బెంగళూరుకు చెందిన శ్రీనిధిహెల్ల, అనన్య, ఆర్ శాస్త్రిలచే మోహిని భస్మాసుర, రవి కూచిపూడి శిష్య బఅందం చే జయము జయము లలిత కళా వాణికి, ఒరిస్సాకు చెందిన భూపతి గాయత్రిచే ఒడిసి నఅత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి మద్దినేని సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ భారతీయ సంస్కఅతికి పట్టుకొమ్మలు లలిత కళలని వాటిలో ప్రధానమైన సంగీత ప్రధానమైన నఅత్యం మనసుకు శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయని చెప్పారు. గత మూడు దశాబ్దాలుగా డాక్టర్ ఖాజా వెంకట సుబ్రహ్మణ్యం శిష్యురాలిగా కోకా విజయలక్ష్మి వందలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఆమె తన జీవితాన్ని చరితార్ధం చేసుకుందని అన్నారు. కార్యక్రమంలో కళారత్న రాయన గిరిధర్‌గౌడ్, దేవస్థానం పాలకమండలి ప్రధానకార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కాజా వెంకట సుబ్రమణ్యం, కార్యదర్శి, నాట్య విశారద కోకా విజయలక్ష్మి, ఫెస్టివల్ కోఆర్డినేటర్ కూచిపూడి రవి తదితరులు పాల్గన్నారు.

నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

సెప్టెంబరు 15 భారతీయ ఇంజినీర్లందరికీ ఓ పండగరోజు. ప్రఖ్యాత ఇంజినీరు, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ఆ రోజునే. ఈయన స్మారకార్థం ప్రతి సంవత్సరం ఆ రోజును ఇంజనీర్స్ డేగా జరుపుకుంటున్నారు. మౌలిక వసతుల కల్పనకు ఇంజనీరింగ్ రంగం ఎంత ప్రధానమైనదో జీవితాంతం కార్యశీలురుగా నిరూపించిన మహా మనిషి ఆయన. నైతిక విలువల ఆధారంగా పనిచేసి ఇంజనీరింగ్ రంగానికి విశిష్ట మైన గుర్తింపు, గౌరవం సంపాదించి పెట్టారు. అందుకే ఆ మహనీయుని జన్మదినాన్ని 'ఇంజనీర్స్ డే'గా ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి సంవత్సరం ఇంజనీర్స్ డే సందర్భంగా ఈ జాతికి ఆయన చేసిన చిరస్మరణీయ సేవలను మననం చేసుకోవడం ఈతరం ఇంజినీర్లకు, ఇంజనీరింగ్ వృత్తిలో ప్రవేశిస్తున్న లక్షలాది యువతీ యువకులకు ఎంతో స్ఫూర్తిదాయకం...

మహా మనిషి మోక్షగుండం విశ్వేశ్వరయ్య

నేడు ఇంజినీర్స్ డే

నాణ్యతాప్రమాణాలు పెరగాలి : కె.ఎన్.శ్రీనివాసరావు, కెఎన్ఆర్ అసోసియేట్స్

ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి పట్టాలు పుచ్చుకొని బయటకి వస్తున్నవారు లక్షల్లో ఉన్నా వారిలో చాలా మందికి సరైన అవగాహన లేకపోవటంతో ఉపాధి పొందలేక పోతున్నారు. నేటి ఇంజినీరింగ్ విద్యార్థులు మోక్షగుండం గురించి తెలుసుకుని ఆయన చూపిన బాటలో నడవాలి. కాలేజీలో ఉన్నప్పుడే అన్ని విధాల శిక్షణ పొందితే చదువు పూర్తయిన వెంటనే ఉపాధి పొందొచ్చు. ఎక్కువ మంది విద్యార్థులు విద్యా కాలమంతా వృథాగా గడిపి కాలేజి నుండి బయటకు వచ్చాక ఉపాధి కోసం వెతికినా దానికి సరిపోయిన ఉపాధి దొరకదు. నేటి సమాజంలో ఇంజినీరింగ్ పాత్ర గణనీయంగా పెరిగింది. నిర్మాణ రంగంలో గానీ టెక్నాలజి రంగంలో గానీ అన్ని రకాల ఇంజినీరింగ్ టెక్నాలజీ నేడు ప్రజా జీవనాన్ని పెనవేసుకుని ఉంది. ప్రతిరోజూ ఏదో ఒక కొత్త టెక్నాలజీలు అవిష్కృతమవుతున్నాయి. విద్యార్థులు మన దేశంలోని అనేక సమస్యలకు కొత్త టెక్నాలజీ, ఆవిష్కరణల ద్వారా సమాజానికి సేవ చేయడమే మోక్షంగుండం విశ్వేశ్వరయ్యకు వారసులుగా నిలబడగలగడం.

ఇంజినీరింగ్ విద్య ఎంతో ఉత్తమం - కెఎస్ఆర్ కుటుంబరావు, ఛార్టెడ్ ఇంజినీర్, గుంటూరు

నేటి ప్రపంచంలో ఇంజినీరింగ్ విద్య అత్యున్నతమైనదిగా రాణిస్తోంది. ఇతర రంగాల విద్య కంటే కూడా ఎక్కువమంది మేధావి వర్గ విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను ఎంచుకుంటున్నారు. ఐఐటిఎస్, ఎఐటిఎస్ యూనివర్శిటీల విద్యార్థులు ఎంఐటి లాంటి అకౌంట్స్, పొలిటికల్, ఫైనాన్స్, బ్యాంకింగ్, అంతరిక్ష ప్రయోగాలు, ప్రకృతి వైపరీత్యాలు లాంటి వాటిని పుక్కిటపట్టి అత్యద్భుతంగా సమాజానికి, దేశానికి ప్రపంచానికి సహాయం ఉంటున్నారు. ఒక చిన్న 'చిప్'తోనే ఒక వ్యక్తి రోగనిర్ధారణ, ముందు జాగ్రత్తలు తెలియజేసే స్థితికి ఈ విద్య చేరింది. ఎలక్ట్రానిక్ యుగంలో మనిషి ఏ పనినైనా ఇంటి నుండే చేయగల గడం ఇంజినీరింగ్ విద్య గొప్పదనం. ఇరిగేషన్, ఆర్ అండ్ బి ద్వారా ప్రజలకు కావాల్సిన కూడు, గూడు గుడ్డ ఇస్తున్నది. విద్యుత్, ఎలాక్ట్రానిక్స్, కంప్యూటర్ విద్య వల్ల ఆధునిక పథకాల అమలు నిష్ప క్షపాతంగా చేయగలు గుతున్నాం. ఇలాంటి ఫలితాలు ముందే ఊహించి మనకు ఆధునిక ఆలయాలను అందించిన మేధావి మోక్షగుండం విశ్వేశ్వరయ్య. ఆయనకు హృదయపూర్వక నమస్కారాలు. భావి ఇంజినీర్లు నూతన ఆవిష్కరణపట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి.

మహామేధావి మోక్షగుండం విశ్వేశ్వరయ్య

తిరుమలశెట్టి సుధీర్

ప్రెసిడెంట్, లైసెన్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా.

సెప్టెంబర్ 15వ తేదీన సర్ మోక్షగుండం విశ్వేశ్వర్య జయంతిని పురస్కరించుకుని భారత దేశంలో ఇంజనీర్స్ డే వైభవంగా నిర్వహించు కుంటారు. విశ్వేశ్వరయ్య అనేక నీటి స్టోరేజీ అక్వి డెక్టులు, డ్యాముల నిర్మాణం చేపట్టి తిరుగులేని మహా మేధావిగా, ప్రపంచం మెచ్చిన ఇంజనీరుగా పేరు ప్రఖ్యాతులు గావించారు. ఆయన పర్యవేక్షణలో కావేరీ నదిపై నిర్మితమైన కృష్ణాసాగర్ డ్యామ్, బాంబేలోని పలు డ్యాములు నేటికీ మానవ నిర్మిత సాక్ష్యాలుగా చెక్కు చెదరకుండా పని చేస్తున్నాయి. ప్రతి అణువు లోనూ నాడు, నేడు, రేపు సాంకేతిక పరిజ్ఞానమే కావాల్సి వస్తుంది కాబట్టి ప్రతి ఇంజినీరుకూ ప్రతి రంగంలో ప్రాముఖ్యత ఉంది. మానవ నిర్మితమైన కట్టడాలు శిథిలావస్థకు చేరుకొన్నవి చాలా ఉన్నాయి. ప్రజలు కూడా వీటి పరిరక్షణకు నడుంబిగించాలి. ప్రజలు, అధికారులు, అన్ని రంగాల్లోని ప్రముఖులు పర్యావరణ పరిరక్షణకు కనీస జాగ్రత్తలు పాటించాలి. ఈ భూమి మానవునికి కావాల్సిన సమస్త అవరాల్నీ సమకూరుస్తోంది. ఇందులో ఒక ఉదాహరణను పరిశీలిస్తే మనుగుడకు ప్రాణాధారమైన నీరు, విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన బొగ్గు, వాహనాలకు అవసరమైన ఇంధన, దేశ ఆర్థిక సమతుల్యతకు అవసరమైన బంగారం.. ఇలా ఎన్నింటినో భూమి అందిస్తోంది. కూర్చుని తింటే కొండలైనా కరుగు తాయి. మన నిర్లక్ష్యం మన భవిష్యత్ తరాల వారికి 'చేతిలో చిప్ప' పెడుతుంది. భూమి మనకిచ్చే నీటిని జాగ్రత్తగా వాడు కోవడం మన కింకర్తవ్యం కావాలి. ప్రకృతి మనకిచ్చే నీటిని జాగ్రత్త చేద్దాం.. ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపుదాం.. జాతీయ రహదారులు, ఇతర రహదారుల విస్తరణ పేరుతో చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికేస్తున్నారు. ప్రజలు ఈ చెట్ల కోసం ఆందోళనలు చేయాలి. సౌకర్యాలు మెరుగు పర్చుకుంటూనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. నీటి వృథాను పూర్తిగా అరికట్టాలి. ఇందుకు కొన్ని కఠిన నిబంధనలు, స్వీయ క్రమశిక్షణ పాటించాలి. అందుకు ఈ క్షణం నుండే నడుం బిగించాలి.